సాక్షి
పశ్చిమగోదావరి

శుక్రవారం । 17 । నవంబర్ । 2023



కొడుకే హంతకుడు

జీలుగుమిల్లి మండలం రాచన్నగూడెం ఎర్రచెరువు సమీపంలో కన్నకొడుకే తల్లిని హతమార్చినట్టు పోలీసులు నిర్ధారించారు.

8లో ▸



ఒక శాతం వడ్డీకే రుణం

వ్యవసాయ అనుబంధ రంగాల అభివృద్ధికి ఒక శాతం వడ్డీకే రుణాలిస్తామని రాష్ట్ర సహకార కేంద్ర బ్యాంకు ఎండీ శ్రీనాథ్‌రెడ్డి తెలిపారు.

8లో ▸




తీరంలో పర్యాటక శోభ

మొగల్తూరు మండలంలోని పేరుపాలెం బీచ్ మరోమారు బీచ్ ఫెస్టివల్‌కు సిద్ధమవుతోంది. వచ్చే జనవరిలో ఉత్సవాలను ప్రభుత్వం నిర్వహించనుంది.

8లో ▸

పేదలకు పట్టాభిషేకం

- 22(ఎ) అసైన్డ్ భూములకు శాశ్వత పట్టాలు
- నూజివీడులో శాశ్వత హక్కుతో పట్టాల పంపిణీకి శ్రీకారం చుట్టనున్న సీఎం జగన్
- నేడు నూజివీడులో బహిరంగ సభ
- రాష్ట్రవ్యాప్తంగా భూ పంపిణీకి శ్రీకారం
- ఏలూరు జిల్లాలో 12,886.37 ఎకరాల పంపిణీ



సాక్షి ప్రతినిధి, ఏలూరు : ఏళ్ల తరబడి నుంచి భూమి సాగు చేసుకుని హక్కులు లేని రైతులకు, భూమి లేని నిరుపేదలకు భూ పంపిణీతో శాశ్వత ప్రయోజనం చేకూర్చే కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. 2003కు ముందు పంపిణీ చేసిన 22(ఎ) జాబితాలో ఉన్న అసైన్డ్ భూములు, 22(ఎ) జాబితాలో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ భూములతో పాటు పేదలకు అసైన్డ్ భూములపై శాశ్వత హక్కుతో పట్టాలు పంపిణీ చేసే కార్యక్రమానికి శుక్రవారం ఏలూరు జిల్లాలోని నూజివీడులో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టను న్నారు. ఒక్క ఏలూరు జిల్లాలోనే 10,303 మందికి 12,886.37 ఎకరాల భూమిని శాశ్వత హక్కుతో అందించనున్నారు. దీంతో పాటు 31 గ్రామాల్లో ఎస్సీ శ్మశాన వాటికలకు 33.32 ఎకరాల భూమిని కూడా ఇదే వేదిక నుంచి మంజూరు చేయనున్నారు. మరోవైపు సీఎం సభకు నూజివీడు ముస్తాబైంది. పట్టణమంతా భారీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడంతో పాటు హెలీప్యాడ్, బహిరంగ సభ వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాట్లలో నిమగ్నమయ్యారు.

వేలాది మందికి ప్రయోజనం

ఏలూరు జిల్లాలోని నూజివీడులో శుక్రవారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించనున్నారు. వివిధ పథకాల ద్వారా భూ పంపిణీ కార్యక్రమానికి నూజివీడులో శ్రీకారం చుట్టనున్నారు. ఏళ్ల తరబడి అసైన్డ్ భూములు సాగు చేస్తూ పట్టాలు, పాస్ పుస్తకాలు లేకపోవడం వల్ల భూమి విలువ లేకపోవడంతో పాటు ప్రభుత్వ పథకాలకు వేలాది మంది సాగుదారులు అనర్హులుగా మిగిలిపోయిన పరిస్థితి. గత ప్రభుత్వ హయాంలో వేలాది ఎకరాలను నిషేధిత జాబితా (22-ఎ)లో చేర్చడంతో జిల్లాలో భూ సంబంధిత సమస్యలు అధికంగా ఉన్నాయి. దీనిపై సమగ్ర అధ్యయనం అనంతరం పేదలకు మేలు చేయాలని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంకల్పించి అర్హులైన నిరుపేదలకు అసైన్డ్ భూములను శాశ్వత హక్కుతో కూడిన పత్రాల పంపిణీతో పాటు 22(ఎ)లో ఉన్న అసైన్డ్ భూములు, సర్వీస్ ఈనాం భూములు, ఎస్సీ కార్పొరేషన్ భూములకు సంబంధించి అర్హులకు శాశ్వత హక్కు పత్రాలు అందించనున్నారు. దీనిద్వారా ఏలూరు జిల్లాలోని ఏడు నియోజకవర్గాలతో పాటు ద్వారకాతిరుమల మండలంతో కలిపి జిల్లాలో వేలాది మంది రైతులకు శాశ్వత ప్రయోజనం లభించనుంది.

ఏలూరు జిల్లాలో పంపిణీ ఇలా..

- నూజివీడు నియోజకవర్గంలో 22(ఎ)లో ఉన్న అసైన్‌మెంట్ భూమి 2781.38 ఎకరాలను 2,580 మందికి అందజేయనున్నారు. అలాగే కొత్తగా 320.96 ఎకరాల అసైన్డ్ భూమిని 471 మందికి హక్కు పత్రాలతో ఇవ్వనున్నారు.
- చింతలపూడిలో 22(ఎ)లో ఉన్న అసైన్డ్ భూమి 3780.15 ఎకరాలను 2,464 మందికి, 22(ఎ)లో ఎస్సీ కార్పొరేషన్ భూములు 134.76 ఎకరాలను 205 మందికి, కొత్తగా 20.17 ఎకరాల అసైన్డ్ భూమిని 37 మందికి పంపిణీ చేయనున్నారు.
- దెందులూరు నియోజకవర్గంలో 503.24 ఎకరాల 22(ఎ) అసైన్డ్ భూమిని 479 మందికి, అలాగే 22(ఎ)లో ఉన్న ఎస్సీ కార్పొరేషన్ భూములు 157.69 ఎకరాలు 319 మందికి ఇవ్వనున్నారు.
- కైకలూరు నియోజకవర్గంలో 310.32 ఎకరాల 22(ఎ) అసైన్డ్ భూమిని 353 మందికి, కొత్తగా 90 సెంట్ల అసైన్డ్ భూమిని ఇద్దరికి ఇవ్వనున్నారు.
- ఏలూరు అర్బన్‌లో 19 సెంట్ల 22(ఎ)లో అసైన్డ్ భూమిని ఒకరికి, 4.61 ఎకరాల ఎస్సీ కార్పొరేషన్ భూమి 9 మందికి ఇవ్వనున్నారు.
- ఉంగుటూరులో 31.67 ఎకరాల 22(ఎ) అసైన్డ్ భూమిని 50 మందికి, 94.39 ఎకరాల ఎస్సీ కార్పొరేషన్ భూమిని 78 మందికి ఇవ్వనున్నారు.
- పోలవరం నియోజకవర్గంలో 2484.64 ఎకరాల 22(ఎ) అసైన్డ్ భూమిని 1775 మందికి, అలాగే కొత్తగా 242 మందికి 351.22 ఎకరాల అసైన్డ్ భూమిని పంపిణీ చేయనున్నారు.
- గోపాలపురం నియోజకవర్గంలోని ద్వారకాతిరుమల మండలంలో 1238 మందికి 1910.08 ఎకరాల 22(ఎ) అసైన్డ్ భూమిని పంపిణీ చేయనున్నారు.

మొత్తంగా ఏలూరు జిల్లాలో 8,940 మందికి, 11,801.67 ఎకరాల 22(ఎ) అసైన్డ్ భూమిని, 611 మందికి 391.45 ఎకరాల 22(ఎ) ఎస్సీ కార్పొరేషన్ భూమిని, కొత్తగా 752 మందికి 693.25 ఎకరాల భూమిని పంపిణీ చేయనున్నారు. దీంతో పాటు జిల్లావ్యాప్తంగా 31 శ్మశాన వాటికలకు 33.32 ఎకరాల భూమిని కేటాయించారు.

పశ్చిమగోదావరి జిల్లాలో..

- పెనుగొండ, ఆచంట, యలమంచిలి మండలాల్లోని 823 ఎకరాల్లో లంక భూములకు సంబంధించి 1,181 మందికి పత్రాలు ఇవ్వనున్నారు.
- 53 గ్రామాల్లో సర్వే చేసి 249 ఎకరాల అసైన్డ్ భూములకు సంబంధించి 583 మందికి హక్కు పత్రాలు పంపిణీ చేయనున్నారు.
- ఈనాం భూమి 88 సెంట్లు ఇద్దరికి, ఆకివీడు మండలం గుమ్ములూరులో 16 ఎకరాల ఎస్సీ కార్పొరేషన్ భూములను 33 మందికి అందించనున్నారు.
- ఎస్సీ ఏరియాలో శ్మశాన వాటికలు, కమ్యూనిటీ హాళ్ల కోసం 44 ఎకరాలు స్వాధీనం చేసుకున్నారు.

ముఖ్యమంత్రి పర్యటనకు

సర్వం సిద్ధం

నేడు నూజివీడుకు సీఎం జగన్ రాక



ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావుతో కలిసి పరిశీలిస్తున్న కలెక్టర్ ప్రసన్న వెంకటేష్

నూజివీడు: నూజివీడులో శుక్రవారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పర్యటించనున్న నేపథ్యంలో ఎమ్మెల్యే మేకా వెంకట ప్రతాప్ అప్పారావుతో కలిసి కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ గురువారం ఏర్పాట్లను పరిశీలించారు. 2003కు ముందు పేదలకు అందజేసిన అసైన్డ్ భూముల లబ్ధిదారులకు ఆ భూములపై శాశ్వత హక్కు కల్పించడం, అసైన్డ్ భూములకు నూతన పట్టాలు పంపిణీ చేయడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం శంకుస్థాపన చేయనున్నారు. విస్సన్నపేట రోడ్డులోని మామిడి పరిశోధన స్థానం పక్కనే ఉన్న జగనన్న టౌన్‌షిప్‌లో ఏర్పాటుచేసిన బహిరంగ సభావేదిక ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం మైలవరం రోడ్డులోని పెట్రోల్ బంకు సమీపంలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌ను పరిశీలించి భద్రతా చర్యలపై సమీక్షించారు. ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలన్నారు. సబ్‌కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, అసిస్టెంట్ కలెక్టర్ (ట్రైనీ) శ్రీపూజ, డీపీఓ తూతిక శ్రీనివాస విశ్వనాథ్, డీఎస్పీ ఈడే అశోక్‌కుమార్ తదితరులు ఉన్నారు.

సెర్ప్ సీఈఓ ఇంతియాజ్ పరిశీలన

సీఎం జగన్ సభా వేదికను సెర్ప్ సీఈఓ ఎండీ ఇంతియాజ్ పరిశీలించారు. స్టేజీ దగ్గర ఏర్పాటుచేసే స్టాళ్లను గురించి స్టాళ్ల ఇన్‌చార్జి, ఏలూరు ఆర్డీఓ ఖాజావలీని అడిగి తెలుసుకున్నారు. భూసర్వే గురించి, జగనన్న కాలనీల్లో నిర్మించే గృహాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలను తెలిపే స్టాళ్లను ఏర్పాటు చేస్తున్నట్టు చెప్పారు.

న్యూస్‌రీల్

సోమేశ్వరుడి శోభ



భీమవరం (ప్రకాశంచౌక్): కార్తీకమాసోత్సవాలు సందర్భంగా పంచారామక్షేత్రం భీమవరం గునుపూడిలోని ఉమా సోమేశ్వర జనార్దన స్వామి ఆలయంలో గురువారం లక్షపత్రి పూజలు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, లక్ష కుంకుమార్చన, జ్యోతిర్లింగార్చన వంటి పూజాదికాలు జరిగాయి. ప్రధాన అర్చకులు చెరుకూరి రామకృష్ణ, కందుకూరి సోంబాబు ఏర్పాట్లను పర్యవేక్షించారు. అధిక సంఖ్యలో భక్తులు స్వామిని దర్శించినట్టు ఈఓ రామకృష్ణరాజు తెలిపారు.

ఓటర్ల జాబితాలో అభ్యంతరాలు పరిష్కరిస్తాం



మాట్లాడుతున్న కలెక్టర్ ప్రశాంతి

భీమవరం (ప్రకాశంచౌక్): ఓటర్ల జాబితా సవరణలో భాగంగా క్లయిమ్‌లు, అభ్యంతరాల పరిష్కారానికి చర్యలు చేపట్టినట్లు కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. గురువారం రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి ముఖేష్ కుమార్ మీనా విజయవాడ నుంచి ఓటర్ల జాబితాపై కలెక్టర్లతో సమీక్షించారు. భీమవరం కలెక్టరేట్ నుంచి కలెక్టర్ ప్రశాంతి, అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫాం 9, 10, 11, 11ఏ, 11బీ కింద వచ్చిన మొత్తం దరఖాస్తులను పరిష్కరించి అప్‌లోడ్ చేశామన్నారు. ప్రతి నియోజకవర్గంలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించామన్నారు.

ఈఆర్వోలతో సమావేశం : ముందుగా కలెక్టర్ తన చాంబర్‌లో నియోజకవర్గాల ఈఆర్వోలతో సమీక్షించారు. క్లయిమ్‌లు, అభ్యంతరాల స్వీకరణకు వచ్చేనెల 9వ తేదీవరకు గడువు ఉందన్నారు. ఆన్‌లైన్‌లోని పెండింగ్ క్లయిమ్‌లను నిర్దిష్ట గడువులోపు పరిష్కరించాలన్నారు. ఈపీ, జెండర్ రేషియో పోలీస్‌స్టేషన్ల వారీగా ఎక్కువగా ఉన్న వాటిని విచారించి చర్యలు తీసుకోవాలన్నారు. డిసెంబర్ 25 నాటికి ఓటర్ల జాబితా సవరణను పూర్తిస్థాయిలో సిద్ధం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ ఎస్.రామసుందర్‌రెడ్డి, డీఆర్వో కె.కృష్ణవేణి, అధికారులు పాల్గొన్నారు.

జీవీఎస్‌కు జాతీయ అవార్డు



జీవీఎస్ శ్రీనివాస్

ఏలూరు టౌన్: ఏపీ గ్రామ, వార్డు సచివాలయ ఎంప్లాయీస్ అసోసియేషన్ ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాల రీజనల్ కో-ఆర్డినేటర్ జీవీఎస్ శ్రీనివాస్ అరుదైన అవార్డుకు ఎంపికయ్యారు. భారతీయ దళిత సాహిత్య అకాడమీ (న్యూఢిల్లీ) దేశవ్యాప్తంగా ఆయా రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న వ్యక్తులకు అవార్డులను ప్రదానం చేస్తోంది. ఈ ఏడాదికి గాను బాబా సాహెబ్ డాక్టర్ అంబేద్కర్ నేషనల్ ఫెలోషిప్ అవార్డ్-2023కు జీవీఎస్‌ను ఎంపిక చేశారు. సామాజిక సేవ, ఉద్యోగుల సమస్యలపై చేస్తున్న పోరాటాలకు గానూ జీవీఎస్‌కు ఈ పురస్కారాన్ని అందించనున్నారు. వచ్చేనెల 10, 11 తేదీల్లో అవార్డును న్యూఢిల్లీలో ప్రదానం చేస్తారని శ్రీనివాస్ తెలిపారు. ఉద్యోగుల సంఘం గౌరవాధ్యక్షుడు కాకర్ల వెంకట్రామిరెడ్డి, పలువురు ఉద్యోగులు, సంఘం నేతలు ఆయనకు అభినందనలు తెలిపారు.

నేడు కులగణనపై రౌండ్ టేబుల్ సమావేశం

ఏలూరు(మెట్రో): సమగ్ర కులగణన-2023లో భాగంగా రీజనల్ స్థాయి రౌండ్ టేబుల్ సమావేశాన్ని శుక్రవారం మధ్యాహ్నం 3 గంటలకు రాజమహేంద్రవరంలోని మంజీర సరోవర్‌లో నిర్వహించనున్నట్టు జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారి ఆర్‌వీ నాగరాణి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే ఈనెల 18న జిల్లాస్థాయి సమావేశం ఏలూరు జిల్లాపరిషత్ కార్యాలయంలో నిర్వహిస్తామని, జిల్లాకు చెందిన చైర్‌పర్సన్లు, డైరెక్టర్లు, వెల్ఫేర్ కార్పొరేషన్, కుల సంఘాల ప్రతినిధులు హాజరుకావాలని కోరారు.

'జగనన్న ప్రగతి పథం'కు తరలిరండి



జగనన్న ప్రగతి పథం పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఐటీ వింగ్ జోనల్ ఇన్‌చార్జి సవరం కిషోర్, నాయకులు

భీమవరం(ప్రకాశం చౌక్): రాష్ట్ర వైఎస్సార్‌సీపీ ఐటీ వింగ్ ఈనెల 18న విజయవాడలో తలపెట్టిన జగనన్న ప్రగతి పథం ర్యాలీ విజయవంతం చేసేందుకు ఐటీ ఉద్యోగులు తరలిరావాలని ఐటీ వింగ్ ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల జోనల్ ఇన్‌చార్జి సవరం కిషోర్ పిలుపునిచ్చారు. గురువారం భీమవరంలో జగనన్న ప్రగతిపథం పోస్టర్లను ఆవిష్కరించిన అనంతరం విలేకరులతో మాట్లాడారు. ఉభయగోదావరి జిల్లాలకు చెందిన ఇతర రాష్ట్రాల్లో ఉన్న ఐటీ ఉద్యోగులు ర్యాలీకి హాజరుకానున్నారని, ఐటీ వింగ్ చేపట్టిన ఈ కార్యక్రమానికి జిల్లాలోని శాసనమండలి చైర్మన్, మంత్రులు, ప్రభుత్వ విప్‌లు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నియోజవర్గ ఇన్‌చార్జిలు పూర్తి సహాయ, సహకారాలు అందిస్తున్నారన్నారు. గత టీడీపీ పాలనలో జరగని.. ప్రస్తుతం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో జరిగిన అభివృద్ధిని ప్రజలకు వివరించడమే లక్ష్యంగా ఈ ర్యాలీ చేపట్టామన్నారు. ఈనెల 18న 50 కార్లలో ర్యాలీగా తూర్పుగోదావరి జిల్లా నుంచి బయలుదేరి పశ్చిమగోదావరి జిల్లా మీదుగా విజయవాడ చేరుకుంటామన్నారు. విజయవాడలోని బందరు రోడ్డులో ర్యాలీ ప్రారంభించి బస్టాండ్ సమీపంలో వైఎస్సార్ విగ్రహం వద్ద ర్యాలీ పూర్తవుతుందన్నారు. ర్యాలీని ఐటీ వింగ్ రాష్ట్ర అధ్యక్షుడు పూసంరెడ్డి సునీల్ ప్రారంభిస్తారని తెలిపారు. ఐటీ వింగ్ జిల్లా అధ్యక్షుడు సుమంత్ గుద్దటి, రాష్ట్ర జనరల్ సెక్రటరీ పడాల కిషోర్‌రెడ్డి, రాష్ట్ర కార్యదర్శులు కిషోర్‌బాబు, నానిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే నిమ్మలవి చీప్ ట్రిక్కులు



పాలకొల్లులో విలేకరులతో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల గోపి

పాలకొల్లు అర్బన్: టిడ్కో గృహాల్లో ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు తలపెట్టిన వంటావార్పు కార్యక్రమాన్ని పోలీసులు నిలుపుదల చేయడంతో మీడియాలో ప్రచారం కోసం చీప్ ట్రిక్కులకు తెరలేపారని వైఎస్సార్ సీపీ పాలకొల్లు నియోజకవర్గ ఇన్‌చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఆగ్రహం వ్యక్తం చేశారు. టిడ్కో గృహాల సముదాయంలో వారం రోజుల్లో పల్లె నిద్ర చేసి గత టీడీపీ ప్రభుత్వం టిడ్కో లబ్ధిదారులను ఎలా మోసం చేసిందో వివరిస్తామన్నారు. పాలకొల్లు ఏఎంసీ అతిథి గృహంలో గురువారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పల్లె నిద్రలో బ్యాంక్ మేనేజర్లతో పాటు లీగల్ అడ్వైజర్‌ని కూడా రప్పించి వాస్తవాలు తెలియజేస్తామన్నారు. ఎమ్మెల్యే నిమ్మలకు ధైర్యం ఉంటే నిజనిర్ధారణకు చర్చావేదికకు రావాలని సవాల్ విసిరారు. ఈనెల 8న పాలకొల్లులో జరిగిన వైఎస్సార్ సీపీ సామాజిక సాధికార బస్సు యాత్రకు అనూహ్య స్పందన రావడంతో జీర్ణించుకోలేక ఎమ్మెల్యే నిమ్మల చౌకబారు విమర్శలకు పాల్పడుతున్నారని ధ్వజమెత్తారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం అధికారంలోకి రాగానే టిడ్కో గృహాల్లో ప్లంబింగ్, వాటర్ పైపులైన్‌లు, మురుగు డ్రెయిన్‌లు, మంచినీటి కుళాయి పైపులైన్‌లు, మరుగుదొడ్లు, రంగుల పనులు పూర్తి చేసి 1,756 మందికి ఫ్లాట్‌లు అప్పగించిందన్నారు. చంద్రబాబు, ఎమ్మెల్యే నిమ్మల కమీషన్లకు కక్కుర్తి పడి పనులను నాసిరకంగా చేయించడంతో లబ్ధిదారులు ఇబ్బంది పడుతున్నారన్నారు. నెలాఖరుకు మరికొన్ని ఫ్లాట్‌లను లబ్ధిదారులకు అప్పగిస్తామన్నారు. ఎన్నికల ముందు జగన్ ఇచ్చిన హామీ మేరకు 300 చదరపు అడుగుల గృహాలను ఉచితంగా అందించారని, దీని కోసం రూ.129 కోట్లను ప్రభుత్వం బ్యాంకులకు చెల్లించిందన్నారు. అలాగే 365, 437 చదరపు అడుగుల ఇళ్ల లబ్ధిదారులకు చెల్లించిన సొమ్ములో 50 శాతం రాయితీలిచ్చారని గుడాల గోపి వివరించారు. రాష్ట్ర ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనందప్రకాష్, పార్టీ పరిశీలకులు గుణ్ణం నాగబాబు, యడ్ల తాతాజీ, మండల పరిషత్ మాజీ ప్రతిపక్షనేత చిట్టూరి ఏడుకొండలు, పార్టీ మండలాల కన్వీనర్లు విప్పర్తి ప్రభాకరరావు, పొత్తూరి బుచ్చిరాజు, ఏఎంసీ మాజీ చైర్మన్ సాలా నరసయ్య, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి ప్రాధాన్యం

- జిల్లాలో మొదలైన ధాన్యం సేకరణ
- 2.19 లక్షల ఎకరాల్లో సార్వా సాగు
- 4.56 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యం
- పారదర్శకంగా నిబంధనల అమలు



వరిసిరులు.. యంత్రాలతో సార్వా కోతలు

జిల్లాలో సార్వా సాగు	ధాన్యం సేకరణ లక్ష్యం
2.19 లక్షల ఎకరాలు	4.56 లక్షల టన్నులు

ధాన్యం కొనుగోలు కేంద్రాలు	314
జీపీఎస్ వాహనాలు	1,900
గోనె సంచులు సిద్ధం (లక్షలు)	15.30

మద్దతు ధర (75 కిలోల బస్తా)	
కామన్ రకం	రూ.1,637
గ్రేడ్ ఏ రకం	రూ.1,652

సాక్షి, భీమవరం: ధాన్యం అమ్మకాల్లో రైతుల కష్టం దళారుల పాలవ్వకుండా, ఏ దశలో వారి జోక్యానికి ఆస్కారం లేకుండా ప్రభుత్వం కొనుగోలు నిబంధనలను కట్టుదిట్టం చేసింది. రైతులకు అండగా ధాన్యం సేకరణ పక్కాగా జరిగేలా మార్గదర్శకాలిచ్చింది. జిల్లాలో 2.19 లక్షల ఎకరాల్లో రైతులు ఖరీఫ్ వరి సాగుచేశారు. ఈ సీజన్‌లో 44 శాతం లోటు వర్షపాతం నమోదైనా సాగునీటి ఎద్దడి తలెత్తకుండా అధికారులు చర్యలు తీసుకోవడం, వాతావరణం అనుకూలించి తెగుళ్ల బెడద తక్కువగా ఉండటంతో పంట ఆశాజనకంగా పండింది. 5.28 లక్షల మెట్రిక్ టన్నులు వరకు దిగుబడి వస్తుందని వ్యవసాయశాఖ అంచనా వేసింది. పంట తుది దశకు చేరుకోవడంతో ఇప్పటికే తాడేపల్లిగూడెం, పెంటపాడు, గణపవరం, తణుకు, ఆచంట తదితర ప్రాంతాల్లో వరి కోతలు మొదలయ్యాయి. ఇప్పటివరకు 20 వేల ఎకరాల్లో వరి కోతలు పూర్తిచేశారు. మరో వారం పది రోజుల్లో సార్వా మాసూళ్లు ఊపందుకుంటాయని వ్యవసాయాధికారులు అంటున్నారు. రైతుల నుంచి 4.56 లక్షల టన్నుల ధాన్యం సేకరణ లక్ష్యంగా పౌరసరఫరాల శాఖ ఆధ్వర్యంలో 314 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటుచేశారు. ఇప్పటివరకు 29 కేంద్రాల ద్వారా 16 వేల క్వింటాళ్ల ధాన్యం సేకరించారు. జిల్లావ్యాప్తంగా ధాన్యం సేకరణకు 15.30 లక్షల గోనె సంచులను అధికారులు సిద్ధం చేశారు.

దళారుల జోక్యానికి చెక్

గతంలో ప్రభుత్వమే ధాన్యం సేకరణ చేసినా కమీషన్ ఏజెంట్లు, మిల్లర్ల జోక్యానికి ఆస్కారం ఉండేది. కొనుగోలు కేంద్రంలో నిర్ధారించిన దానికన్నా తేమ శాతం ఎక్కువనో.. తాలుగింజలు ఉన్నాయనో.. మద్దతు ధరకు కొనుగోలు చేయలేమని బస్తాకు రూ.50 నుంచి రూ.100 కోత పెట్టేవారు. ప్రతికూల వాతావరణ పరిస్థితులు నెలకొన్నప్పుడు రైతుల ఆందోళనను ఆసరాగా చేసుకుని ఈ ధర మరింత తగ్గించేసేవారు. దీంతో రైతులు ఏం చేయాలో పాలుపోక అయినకాడికి అమ్ముకునేవారు. ఈ దుస్థితి నుంచి గట్టెక్కించి రైతులకు పూర్తి ఫలసాయం అందేలా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం నిబంధనలు తెచ్చింది. ధాన్యం ఏ రైస్‌మిల్లుకు వెళ్లాలనేది కంప్యూటరే నిర్ణయించేలా సాఫ్ట్‌వేర్ డిజైన్ చేశారు. రైతు ధాన్యం కొనుగోలు కేంద్రం వద్దకు ధాన్యం శాంపిల్ తీసుకువెళితే అక్కడి సిబ్బంది తేమ శాతం నిర్ధారిస్తారు. ఈ-క్రాప్ నమోదుకు లోబడి ఎన్ని టన్నుల ధాన్యం పంపిస్తుంది ఆన్‌లైన్ చేయగానే గ్రామంలోని ఏ మిల్లుకు తరలించాలో కంప్యూటర్ సూచిస్తుంది. సమీపంలోని మిల్లుల లక్ష్యం పూర్తయితే ఎనిమిది కిలోమీటర్ల దూరంలో ఉన్న రైస్ మిల్లును ఎంపిక చేస్తుంది.

పక్కాగా రవాణ వ్యవస్థ

ధాన్యం రవాణాకు సంబంధించిన నిబంధనలను అధికారులు పక్కాగా అమలుచేస్తున్నారు. అక్రమాలకు తావులేకుండా ధాన్యం తీసుకువెళ్లే ట్రాక్టర్, లారీలకు తప్పనిసరిగా జీపీఎస్ పరికరాలను అమర్చి రిజిస్ట్రేషన్ చేయించాలి. జిల్లాలో ఇప్పటి వరకు 1,900 వాహనాలకు జీపీఎస్ పరికరాలను అమర్చగా 1,800 వాహనాలకు రిజిస్ట్రేషన్ చేశారు.

ధాన్యం కొనుగోళ్లలో నిబంధనలు

- ఈ-క్రాప్‌లో నమోదైన రైతుల నుంచి మాత్రమే ధాన్యం కొనుగోలు చేస్తారు.
- కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు రైతుభరోసా కేంద్రం (ఆర్బీకే) సిబ్బంది తేమ శాతం, కేళీ, రంగుమారిన తదితర పరీక్షలు నిర్వహిస్తారు.
- రైస్‌మిల్లులతో సంబంధం లేకుండా ఆర్బీకే ఫలితాలనే పరిగణనలోకి తీసుకుంటారు.
- రైతులు విక్రయించిన ధాన్యానికి సంబంధించి వాటి విలువ ఇతర వివరాలతో కూడిన ఫండ్ ట్రాన్స్‌ఫర్ ఆర్డర్ (ఎఫ్‌టీఓ) రశీదును రైతులు తప్పనిసరిగా ఆర్బీకే సిబ్బంది నుంచి తీసుకోవాలి.
- ఎఫ్‌టీఓ తీసుకున్న తర్వాత రైతుల పాత్ర ముగుస్తుంది. రైస్‌మిల్లర్లను, అధికారులను రైతులు కలవాల్సిన అవసరం లేదు.
- ఆర్బీకే సిబ్బంది బ్యాంకు గ్యారెంటీ లభ్యత, ధాన్యం రకం, మిల్లు రకం, దూరం తదితర అంశాల ఆధారంగా ఆటోమేటిక్ పద్ధతిలో ఎంపిక చేసి రవాణా చేస్తారు.
- ధాన్యం విక్రయించిన రైతులకు మూడు వారాల్లోపు వారి ఖాతాలకు నగదు జమవుతుంది.
- ఆర్బీకేలో కాకుండా ధాన్యాన్ని బయట విక్రయించుకునే రైతులు తమపేరిట మరొకరు ధాన్యం విక్రయించేందుకు వీలులేకుండా తప్పనిసరిగా తమ పేర్లు ఆర్బీకేలో నమోదు చేయించుకోవాలి.
- రైతులే గోనె సంచులు, హమాలీలు, రవాణా ఏర్పాట్లు చేసుకుంటే మార్గదర్శకాల మేరకు 21 రోజుల్లో రైతుల ఖాతాకు చార్జీలను జమచేస్తారు.
- ఈ ప్రక్రియలో రైతులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురైనా జిల్లా కంట్రోల్ రూం నంబర్ 8121676653లో తెలియజేయాలి.

ఆశాజనకంగా దిగుబడులు



జిల్లాలో వరికోతలు జోరందుకుంటున్నాయి. వాతావరణం అనుకూలించడంతో తెగుళ్ల బెడద తగ్గి పంట ఆశాజనకంగా పండింది. జిల్లాలో 314 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారు. రైతులు సద్వినియోగం చేసుకుని మద్దతు ధర పొందాలి.

– జెడ్.వెంకటేశ్వరరావు, వ్యవసాయశాఖ జేడీ, భీమవరం

క్లుప్తంగా

జాతీయస్థాయి బ్యాడ్మింటన్ పోటీలకు ఎంపిక



విద్యార్థినిని అభినంది స్తున్న కళాశాల కరస్పాండెంట్ చిట్టూరి సత్య ఉషారాణి

తణుకు టౌన్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్ 19 బ్యాడ్మింటన్ పోటీలలో తణుకు మహిళా కళాశాలకు చెందిన విద్యార్థిని చల్లా భవితశ్రీ జాతీయ స్థాయి స్కూల్ గేమ్స్‌కు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ కె.రామకృష్ణ తెలిపారు. ఈ నెల 9 నుంచి 11 వరకూ విశాఖ పట్నంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ అండర్-19 బ్యాడ్మింటన్ పోటీలలో తమ విద్యార్థిని బాలికల సింగిల్స్ విభాగంలో తమ కళాశాలకు చెందిన చల్లా భవితశ్రీ కాంస్య పతకం గెలుచుకున్నట్లు తెలిపారు. రాష్ట్ర జట్టు తరపున జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొనేందుకు అర్హత సాధించినట్లు తెలిపారు.

ఎకో సెన్సిటివ్ జోన్‌పై అవగాహన

మండవల్లి: మండవల్లి తహసీల్దార్ కార్యాలయం వద్ద ఎకో సెన్సిటివ్ జోన్‌పై అటవీశాఖ ఆధ్వర్యంలో గురువారం అవగాహన కార్యక్రమం జరిగింది. ప్రతిపాదిత నిర్ణయంతో పరిణామాలు, పర్యావరణ సంరక్షణ వల్ల కలిగే ప్రయోజనాలు, ఇబ్బందులుపై అవగాహన కోసం కార్యక్రమం ఏర్పాటు చేశారు. మండలంలోని లోకుమూడి, దయ్యంపాడు, చింతపాడు, కొవ్వా డలంక, మణుగునూరు, పెనుమాకలంక, నందిగామలంక తదితర 20 గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించి, వారి అభిప్రాయాలు, అభ్యంతరాలు తెలుసుకున్నారు. డిప్యూటీ ఫారెస్ట్ రేంజ్ ఆఫీసర్ జయప్రకాష్ మాట్లాడుతూ కొల్లేరు సెన్సిటివ్ జోన్ ప్రస్తుతం ఉన్న +5 కాంటూరు జోన్ నుంచి 10 కిలోమీటర్ల పరిధి పెరగడం వల్ల కాలుష్యం తగ్గి జీవరాశి మనుగడకు ప్రయోజనంగా ఉంటుందని పేర్కొన్నారు.

ఎస్ఈబీ పోలీసునంటూ బెదిరింపులు

కలిదిండి: ఎస్ఈబీ(స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో) పోలీసు అంటూ సెల్ ఫోన్ ద్వారా బెదిరించి డబ్బులు వసూలు చేస్తున్న వ్యక్తిని కలిదిండి పోలీసులు గురువారం అరెస్ట్ చేశారు. ఎస్ఐ ప్రియకుమార్ మాట్లాడుతూ కలిదిండి గ్రామానికి చెందిన వలవల అజయ్ కుమార్ ఈనెల 13న ఇదే మండలం యడవల్లి గ్రామానికి చెందిన కోక కృష్ణకు ఫోన్ చేసి తాను సెబ్ పోలీసు అంటూ బెదిరించాడు. బెల్ట్ షాప్ నిర్వహిస్తున్నట్లు తన దృష్టికి వచ్చిందని, కేసు నమోదు చేయకుండా ఉండాలంటే రూ.5 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశాడు. దీనిపై కృష్ణ పోలీసులకు సమాచారం అందించారు. సెబ్ సీఐ రాంబాబు మాట్లాడుతూ అజయ్ కుమార్ గతంలో మద్యం దుకాణంలో పని చేశాడని అన్నారు. ఆ పరిచయాలతో బెదిరిస్తున్నట్లు గుర్తించామన్నారు.

తీరంలో పర్యాటక శోభ

- జనవరిలో పేరుపాలెంలో బీచ్ ఫెస్టివల్
- ఇప్పటికే ఈ బీచ్‌కి బ్లూఫాగ్ గుర్తింపు
- బీచ్ అభివృద్ధిలో నాడు వైఎస్.. నేడు జగన్ ముద్ర

సాక్షి ప్రతినిధి, ఏలూరు: ఓ వైపు అటవీ ప్రాంతం, మరోవైపు గోదావరి అందాలు.. ఇంకో వైపు సముద్ర తీరం కలిసి ఉన్న ఏకైక జిల్లా ఉమ్మడి పశ్చిమగోదావరి. జిల్లాలో ఏకైక బీచ్‌గా రాష్ట్ర స్థాయిలో ఖ్యాతి పొందిన మొగల్తూరు పేరుపాలెం బీచ్ మరోమారు బీచ్ ఫెస్టివల్‌కు సిద్ధమవుతుంది. జనవరి రెండో వారంలో బీచ్ ఫెస్టివల్ పేరుతో ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనుంది. 2020లో శ్రీకారం చుట్టగా కోవిడ్ పరిస్థితులతో మూడేళ్లుగా జరగలేదు. 2024 సంవత్సరం జనవరిలో ఘనంగా నిర్వహించనున్నారు.

మొగల్తూరు మండలం పేరుపాలెం బీచ్‌కు ఏటా లక్షల్లో సందర్శకులు వస్తారు. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చొరవతో బ్లూఫాగ్ గుర్తింపు యత్నాలు తుదిదశకు చేరాయి. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత 2020లో మొదటి సారి పేరుపాలెం బీచ్‌లో రాష్ట్ర ప్రభుత్వం మూడురోజుల పాటు బీచ్ ఫెస్టివల్‌ను విజయవంతంగా నిర్వహించింది. ప్రతీ ఏటా ఒక్క కార్తీక మాసంలోనే పేరుపాలెం బీచ్‌ను 3 లక్షలు మంది వరకూ సందర్శిస్తారు. ఇక వారాంతరాలు, సెలవు దినాలు, పండుగల సమయంలో ఇతర జిల్లాల నుంచి కూడా పెద్ద ఎత్తున పర్యాటకులు సందర్శిస్తారు.



టూరిజం శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన రిసార్ట్స్

నాడు బీచ్ అభివృద్ధికి వైఎస్సార్ బీజం

2006 ముందు వరకు పేరుపాలెంకు కనీసం గుర్తింపు లేని తరుణంలో దివంగత వైఎస్సార్ బీచ్ అభివృద్ధికి బీజం వేశారు. 2006లో మెట్టిరేవు, మోళ్లపర్రు మీదుగా 3.50 కిలోమీటర్లు మేర బీచ్‌రోడ్డుకు రూ 2.86 కోట్లు మంజూరు చేయడంతో వెంటనే రోడ్డు నిర్మించారు. అప్పటి నుంచి బీచ్‌కు సందర్శకుల సంఖ్య పెరుగుతూ వచ్చింది.

బ్లూఫాగ్ బృందం పర్యటన

2020 ఫిబ్రవరిలో పేరుపాలెంలో బీచ్ ఫెస్టివల్‌ను ఘనంగా నిర్వహించారు. ఈ క్రమంలోనే రాష్ట్ర ప్రభుత్వం విశాఖపట్నం, అటు తూర్పుగోదావరి జిల్లాలోని కాకినాడ బీచ్‌లతో పాటుగా పేరుపాలెం బీచ్‌కు బ్లూఫాగ్ గుర్తింపు ఇవ్వాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరింది. దీంతో 2020 డిసెంబర్‌లో కేంద్ర ప్రభుత్వం నియమించిన బ్లూఫాగ్ బృందం తీరంలో పర్యటించింది. పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు బీచ్‌లు అనుకూలంగా ఉన్నాయని బృందం సభ్యులు ప్రభుత్వానికి నివేదిక ఇచ్చారు. విశాఖ ఎ- గ్రేడ్‌గా, కాకినాడ, పేరుపాలెం బీచ్‌లు బీ-గ్రేడ్‌గా బ్లూఫాగ్ గుర్తింపునకు ఎంపికయ్యాయి. గుర్తింపు లభించిన వెంటనే బీచ్‌లో అభివృద్ధి పనులు చేపట్టేందుకు ఏడాదికి రూ.కోటి నుంచి రూ.3 కోట్ల వరకూ నిధులు మంజూరవుతాయి.

కేరళ కోవలం బీచ్ తరహాలో

కేరళలోని కోవలం బీచ్‌ను తలదన్నే అందాలు పేరుపాలెం బీచ్ సొంతం. బీచ్‌లో చుట్టుపక్కల కొబ్బరి తోటలు, సరుగుడు తోటలు ఉన్నాయి. మేరీమాత ఆలయం, వెంకటేశ్వరస్వామి ఆలయం, మత్స్యనారాయణస్వామి ఆలయాలు మత సామ



వేగంగా సాగుతున్న వైఎస్సార్ స్మృతివనం పనులు



2020లో జరిగిన బీచ్ ఫెస్టివల్‌లో సందర్శకులతో కిటకిటలాడుతున్న పేరుపాలెం బీచ్(ఫైల్)

రస్యానికి ప్రతీకగా నిలుస్తాయి. భీమవరం, నరసాపురం ప్రాంతాల నుంచి బీచ్ రోడ్డు అనుసంధానంగా పలు రహదారుల నిర్మాణాలకు రూ.75 కోట్లు ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ పనులు కొన్ని ప్రారంభమయ్యాయి. బీచ్‌లో రాష్ట్ర టూరిజం శాఖ ఇప్పటికే రిసార్ట్స్ నిర్మించింది. వీఐపీ గెస్ట్‌హౌస్ నిర్మించారు. ప్రైవేట్ భాగస్వామ్యంతో రాబోయే 5 ఏళ్లలో రూ.40 కోట్లతో హోటల్స్, రిసార్ట్స్, స్పోర్ట్స్ కాంప్లెక్స్‌ల నిర్మాణాలకు అనుమతులు ఇచ్చారు. పేరుపాలెం బీచ్ నుండి కేపీపాలెం బీచ్ వరకు ఉన్న 3.5 కిలోమీటర్ల రహదారిని రూ.3 కోట్లతో డబుల్ రోడ్డుగా నిర్మించారు. ముత్యాలపల్లి, మోడీ వయా పేరుపాలెం బీచ్ రోడ్డు నిర్మాణానికి రూ.28 కోట్ల కేటాయింపు, మెట్రేవు, అల్లంవారి మెరక మీదుగా పేరుపాలెం బీచ్ రోడ్డుకు రూ.8 కోట్లు కేటాయింపు, బియ్యపుతిప్ప, వేములదీవి, చినమైనవానిలంక, పెదమైనవానిలంక గ్రామాల నుంచి పేరుపాలెం బీచ్‌ను కలుపుతూ రూ.4.50 కోట్లతో రహదారి నిర్మాణ పనులు జరుగుతున్నాయి.

వైఎస్సార్ స్మృతివనం

2020లో జరిగిన బీచ్ ఫశ్రీస్టివల్‌లో పేరుపాలెం, కేపీపాలెం బీచ్‌లను వైఎస్సార్ బీచ్‌లుగా ప్రభుత్వం అధికారకంగా నామకరణం చేసింది. ప్రస్తుతం కేపీపాలెం బీచ్‌లో మహానేత వైఎస్ రాజశేఖర రెడ్డి 20 అడుగుల కాంస్యం విగ్రహం ఏర్పాటుతో పాటు ఆయన జీవిత విశేషాలను తెలియచేసేలా రూ.కోటి వ్యయంతో మ్యూజియం, స్మృతి వనం పనులు జరుగుతున్నాయి..

బ్లూఫాగ్ గుర్తింపు వస్తే మరిన్ని నిధులు



పేరుపాలెం బీచ్‌కు బ్లూఫాగ్ గుర్తింపు ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వం కేంద్రాన్ని కోరింది. బ్లూఫాగ్ బృందం స్థానికంగా పర్యటించింది. దేశంలోని ముంబయి, చెన్నై లాంటి ప్రముఖ బీచ్‌ల జాబితాలో పేరుపాలెం చేరుతుంది. నిధులు వస్తే బీచ్‌ను మరింతగా అభివృద్ధి చేయొచ్చు.

– ముదునూరి ప్రసాదరాజు, ప్రభుత్వ చీఫ్ విప్

విలీన గ్రామాల్లో ఉపాధి పనులు

- 3 మున్సిపాలిటీల్లో 15 గ్రామాల విలీనం
- సుమారు 2,500 మందికి పనుల కల్పన

భీమవరం(ప్రకాశం చౌక్): జిల్లాలోని మున్సిపాలిటీల్లోని విలీన గ్రామాల్లో ఉపాధి హమీ పథకం పనుల కల్పనకు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి చర్యలు చేపట్టారు. జిల్లాలో పాలకొల్లు, భీమవరం, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీలకు సంబంధించి 16 గ్రామాలు ఆయా మున్సిపాలిటిల్లో విలీనం చేశారు. దాంతో ఆయా గ్రామాలు పట్టణ పరిధిలోకి రావడంతో అక్కడ ఏడాదికి పైగా ఉపాధి పనులు నిలిపేశారు. గ్రామాల విలీనంపై అభ్యంతరాలు రావడంతో కోర్టులో కేసులు నడుస్తున్నాయి. దాంతో విలీనం గ్రామాల్లో కూడా ఉపాధి హమీ పనులు కల్పించి ఆయా గ్రామాల ప్రజలకు ఉపాధి కల్పించాలని కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకున్నారు. పనులు కల్పించాలని అధికారులకు అదేశాలు జారీ చేశారు.

పనులకు శ్రీకారం

పట్టణాల్లోని విలీన గ్రామాల్లో శుక్రవారం నుంచే ఉపాధి పనులకు డ్వామా అధికారులు శ్రీకారం చుడుతున్నారు. భీమవరం మున్సిపాలిటీలో కొవ్వాడ అన్నవరం, చిన అమిరం, రాయలం, తాడేరు, పాలకొల్లు మున్సిపాలిటీలో భగ్గేశ్వరం, పూలపల్లి, ఉల్లంపర్రు, అడవిపాలెం, వరిధనం, యాళ్లవానిగరువు, కొంతేరు, తాడేపల్లిగూడెం మున్సిపాలిటీ పరిధిలో కుంచనపల్లి, ఎల్.అగ్రహరం, పడాల, పత్తిపాడు గ్రామాలు విలీనమయ్యాయి. ఈ గ్రామాలకు సంబంధించి సుమారు 2500 మంది ఉపాధి కూలీలు ఉన్నారు. వారికి నేటి నుంచి ముమ్మరంగా ఉపాధి పనులు కల్పించనున్నారు. ఏడాదికి పైనే ఉపాధి పనులు లేకపోవడంతో ఇబ్బందులు పడిన పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఉపాధి పనులు ఉపయోగపడనున్నాయి.



మున్సిపాలిటీ	విలీన గ్రామాల సంఖ్య	ఉపాధి జాబ్ కార్డులు	కూలీలు
భీమవరం	5	557	772
పాలకొల్లు	7	481	603
తాడేపల్లిగూడెం	4	776	1,211

ఉపాధి పనులు చేపడుతున్నాం



కలెక్టర్ ఆదేశాలతో జిల్లాలోని మూడు మున్సిపాలిటీల్లో విలీనమైన 16 గ్రామాల్లో ఉపాధి పథకం పనులు చేపడుతున్నాం. శుక్రవారం నుంచే ఆయా గ్రామాల్లో ఉపాధి పనులు ప్రారంభిస్తున్నాం. జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబంలో కూలీలకు ఉపాధి పనులు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. క్షేత్ర స్థాయి అధికారులకు ఆయా గ్రామాల్లో ఉపాధి పనులు పక్కాగా జరిగేలా అదేశాలు ఇచ్చాం.

– ఎస్‌టీవీ రాజేశ్వరరావు, డ్వామా పీడీ

కొడుకే హంతకుడు

మహిళ అనుమానాస్పద మృతి కేసులో వీడిన మిస్టరీ

బుట్టాయగూడెం(జీలుగుమిల్లి): జీలుగుమిల్లి మండలం రాచన్నగూడెం ఎర్రచెరువు సమీపంలో ఒక మహిళ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనలో మిస్టరీ వీడింది. కన్నకొడుకే తల్లిని చంపినట్లు పోలీసులు నిర్ధారించారు. గురువారం సీఐ బి.వెంకటేశ్వరరావు తెలిపిన వివరాల ప్రకారం జీలుగుమిల్లి మండలం రాచన్నగూడెంకు చెందిన కన్నోజు అనసూయ(65) చిన్నకుమారుడు శ్రీను వద్ద ఉంటోంది. తనకొచ్చిన పింఛను, పొదుపు చేసిన సొమ్ము మొత్తం రూ.50 వేలు దాచుకుని చిన్నకుమారుడు శ్రీనుకి ఇచ్చింది. తల్లి దగ్గర తీసుకున్న డబ్బులను శ్రీను ఆ గ్రామంలో మరో వ్యక్తికి అప్పుగా ఇచ్చాడు. మూడు రోజుల క్రితం తాను దాయమని ఇచ్చిన డబ్బును తిరిగి ఇవ్వమని అనసూయ శ్రీనుపై ఒత్తిడి తెచ్చింది. శ్రీను ఆ సొమ్మును అప్పు చేసి ఈ నెల 13న తిరిగి ఇచ్చాడు. తన తల్లి వల్ల అప్పు చేయాల్సి వచ్చిందని కోపాన్ని పెంచుకున్నాడు. కొడుకు నుంచి డబ్బులు తీసుకున్న అనసూయ ఇంటి నుంచి వెళ్ళిపోతానని చెప్పి బయటకు వెళ్ళిపోయింది. రాత్రి మళ్లీ ఇంటికి వచ్చిన అనసూయ కొడుకు శ్రీనుతో గొడవ పడింది. కోపంతో శ్రీను పక్కనే ఉన్న టేకు చెక్కతో మోకాళ్ళపై కొట్టాడు. ఆమె బాధతో బయటకు వెళ్ళిపోయింది. పెద్దలకు చెబుతుందనే భయంతో శ్రీను వెనకే వెళ్ళి వీధి చివర మలుపు సమీపంలో ఆమె గొంతు నొక్కి హత్య చేసినట్లు సీఐ తెలిపారు. ఎవరికీ అనుమానం రాకుండా ఇంటికి వెళ్ళి ఆమె చెప్పులు తీసుకుని అక్కడి నుంచి మృత దేహాన్ని ద్విచక్ర వాహనంపై తీసుకువెళ్ళి ఎర్ర చెరువు వద్ద పడేశాడు. హత్య చేసిన విషయాన్ని కామయ్యపాలెం వీఆర్‌ఓ శ్రీను ఒప్పుకున్నాడు. మృతురాలు కుమార్తె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.



నిందితుడిని అరెస్ట్ చేసి వివరాలు వెల్లడిస్తున్న సీఐ వెంకటేశ్వరరావు

నిధుల దుర్వినియోగంపై విచారణ

నరసాపురం రూరల్: డ్వాక్రా శ్రీనిధి నిధుల దుర్వినియోగంపై గురువారం పేరుపాలెం సౌత్ పంచాయతీలో అధికారులు విచారణ నిర్వహించారు. గ్రామానికి చెందిన వీఏఓ సభ్యుల నుంచి శ్రీ నిధి రుణాలకు సంబంధించి వాయిదా సొమ్ములు వసూలు చేసి బ్యాంకుకు చెల్లించకుండా దుర్వినియోగం చేశాడు. 2022లో ఇది జరగగా.. సుమారు రూ.14 లక్షలు రికవరీ జరగనట్లు గుర్తించి పోలీసులకు ఫిర్యాదు చేయగా వీఓఏపై మొగల్తూరు పోలీసులు కేసు నమోదు చేసిన సంగతి తెలిసిందే. ఈ వ్యవహారంలో అప్పటి సీసీ ఏసురత్నంను సస్పెండ్ చేశారు. తాను ఏ తప్పు చేయలేదని సీసీ ఉన్నతాధికారులకు చెప్పడంతో గురువారం మళ్లీ విచారణ చేశారు. విచారణలో వీఓఏ అవకతవకలకు పాల్పడినట్టు గుర్తించారు. ఏపీఎం, సీసీల నిర్లక్ష్యం కారణంగా నిధులు కాజేసినట్లు అధికారులు గుర్తించారు. సభ్యులు చెల్లించిన సొమ్ముకు రసీదులు ఇవ్వకుండా వీఓఏ అవినీతికి పాల్పడ్డాడని, రికవరీలో అధికారులు విఫలమయ్యారని విచారణలో గుర్తించారు.

పంచారామాలకు ప్రత్యేక బస్సులు



పంచారామాల పోస్టర్‌లు ఆవిష్కరిస్తున్న దృశ్యం

తణుకు అర్బన్: కార్తీక మాసం సందర్భంగా భక్తుల సౌకర్యార్థం పంచారామాలకు ప్రత్యేక బస్సు లు నడుపుతున్నట్లు తణుకు ఆర్టీసీ డిపో మేనేజరు సప్పా గిరిధరకుమార్ పేర్కొన్నారు. తణుకు డిపోలో గురువారం పంచారామాలకు సంబంధించిన గోడపత్రికలను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గిరిధరకుమార్ మాట్లాడుతూ ఈనెల 19, 26, డిసెంబరు 3, 10 తేదీల్లో తణుకు డిపో నుంచి పంచారామాలకు ప్రత్యేక బస్సులు బయలుదేరుతాయని చెప్పారు. ఈ బస్సులకు రిజర్వేషన్ సదుపాయం ఉందని పల్లె వెలుగు రూ. 700లు, అల్ట్రా పల్లెవెలుగు రూ. 800లు, ఎక్స్‌ప్రెస్ రూ. 900లు, అల్ట్రా డీలక్స్ రూ. 1000లు, సూపర్ లగ్జరీ రూ. 1100లుగా టికెట్ ధరలు నిర్ధారించినట్లు వివరించారు. వివరాలకు 98482 84384, రిజర్వేషన్ కోసం 94404 19144 నంబరులో సంప్రదించాలని కోరారు.

విహారి కార్గో టికెట్ బుకింగ్ కౌంటర్ ప్రారంభం..

తణుకు మున్సిపల్ కార్యాలయ సమీపంలో విహారి కార్గో అండ్ టికెట్ బుకింగ్ కౌంటర్‌ను డిపో మేనేజరు సప్పా గిరిధర కుమార్ గురువారం ప్రారంభించారు. కార్యక్రమంలో సూపరింటెండెంట్ రమణమూర్తి, సీనియర్ అసిస్టెంట్ శేఖర్ పాల్గొన్నారు.

ఖననం చేసిన మృతదేహానికి పోస్టుమార్టం

పోలవరం రూరల్: పోలవరం పంచాయతీ పరిధిలోని కమ్మరగూడానికి చెందిన కొయ్యే విజయలక్ష్మి (27) మృతదేహాన్ని వెలికి తీసి అధికారులు పోస్టుమార్టం నిర్వహించారు. విజయలక్ష్మి ఈ నెల 12న అనుమానాస్పద స్థితిలో మృతిచెందింది. 13న ఆమెను ఖననం చేశారు. ఆమె మృతిపై తండ్రి బొంతు వెంకటరావు ఇచ్చిన ఫిర్యాదు మేరకు స్టేషన్‌లో కేసు నమోదు చేసినట్లు ఎస్సై ఎస్ఎస్ పవన్‌కుమార్ తెలిపారు. అనుమానాస్పద మృతిగా కేసు నమోదు చేశారు. పోలవరం తహసీల్దార్ బి.సుమతి, సీఐ కె.విజయబాబుల ఆధ్వర్యంలో గురువారం ఖననం చేసిన మృతదేహాన్ని వెలికి తీసి పోలవరం సామాజిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి పి.రేణుక ఆధ్వర్యంలో పోస్టుమార్టం నిర్వహించినట్లు ఎస్సై పవన్‌కుమార్ తెలిపారు. మృతికి సంబంధించిన ఘటనా ప్రాంతాన్ని పరిశీలించి, ఆమె పిల్లలను, సమీపంలో ఉన్నవారిని విచారించారు.

ఒక శాతం వడ్డీకే రుణం

ఆప్కాబ్ ఎండీ డాక్టర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి

తాడేపల్లిగూడెం రూరల్ : వ్యవసాయ అనుబంధ 64 రంగాల అభివృద్ధికి ఒక శాతం వడ్డీకే రుణ సదుపాయం కల్పించనున్నట్టు రాష్ట్ర సహకార కేంద్ర బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి అన్నారు. 70వ అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా గురువారం మండలంలోని కొమ్ముగూడెం సొసైటీని ఆయన సందర్శించారు. తొలుత సహకార పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా శ్రీనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఈ ఏఎం(అడ్వాన్స్‌డ్ అమౌంట్) పథకం 2024లో ముగుస్తుందని, మరో రెండేళ్ళు గడువు పెంచామన్నారు. ప్రస్తుతం వంద కోట్ల టర్నోవర్ ఉన్న కొమ్ముగూడెం సొసైటీ త్వరలోనే రూ.200 కోట్ల టర్నోవర్‌కు చేరుకోవాలని ఆకాంక్షించారు. సొసైటీల అభివృద్ధికి అన్ని విధాల సహాయ, సహకారాలు అందిస్తామన్నారు. సొసైటీ ఆవరణలోని గోదాం, సొసైటీ మార్కెట్, ఎరువులు, పురుగు మందుల దుకాణం, వాటర్ ప్లాంట్‌ను పరిశీలించారు. సొసైటీ చైర్మన్ వెలిశెట్టి నరేంద్రకుమార్, సొసైటీ సీఈవో కృష్ణ శర్మలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆప్కాబ్ సీజీఎం వెంకటరత్నం, జనరల్ మేనేజర్ పీఎస్.మణి, డీజీఎం ఎండి.తిలక్, వెంకటరత్నం, డీసీసీబీ సీఈవో బి.శ్రీదేవి, డీజీఎం షఫీ, డీపీడీఎం తులసీధర్, సొసైటీ అకౌంటెంట్ త్రిమూర్తులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సొసైటీల ద్వారా రూ.29 వేల కోట్ల రుణాలు

రాష్ట్ర వ్యాప్తంగా 13 డీసీసీబీ, 1995 సొసైటీల ద్వారా ఈ ఆర్థిక సంవత్సరంలో రూ.32 వేల కోట్ల రుణ లక్ష్యం కాగా, ఇప్పటివరకు దాదాపు రూ.29 వేల కోట్ల రుణాలు అందించినట్లు రాష్ట్ర కోఆపరేటివ్ బ్యాంక్స్ (ఆప్కాబ్) ఎండీ డాక్టర్ ఆర్.శ్రీనాథ్ రెడ్డి తెలిపారు. తాడేపల్లిగూడెం మండలం కొమ్ముగూడెం సొసైటీ వద్ద ఆయన మాట్లాడుతూ.. రాబోయే ఐదు నెలల్లో రుణ లక్ష్యాన్ని సాధిస్తామన్నారు. వ్యవసాయ అనుబంధ 64 రకాల రంగాలకు ఒక శాతం వడ్డీపై రుణ సదుపాయం కల్పించనున్నట్లు తెలిపారు.




తాడేపల్లిగూడెం మండలం కొమ్ముగూడెం సొసైటీలో జరిగిన సమావేశంలో మాట్లాడుతున్న ఆప్కాబ్ ఎండీ డాక్టర్ ఆర్.శ్రీనాథ్‌రెడ్డి

రేషన్ బియ్యం స్వాధీనం

దెందులూరు: మండలంలోని శింగవరం వద్ద 50 క్వింటాళ్ల రేషన్ బియ్యం అక్రమ రవాణా జరుగుతున్నట్లు పోలీసులు గుర్తించారు. వ్యాన్ డ్రైవర్ నామా వీరబాబును ప్రశ్నించగా గుడివాడ పరిసర ప్రాంతాల్లో రేషన్ బియ్యాన్ని తక్కువ రేటుకు కొని కాకినాడకు తరలిస్తున్నట్లు తెలిపారు. రూ. 2 లక్షలు విలువ చేసే బియ్యం, రూ. 9 లక్షల విలువైన వాహనం సీజ్ చేసి చోడిశెట్టి సతీష్, జగదీష్, నామా వీరబాబు, తేజ్‌కుమార్‌పై కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ ఎస్సై రంజిత్ కుమార్ తెలిపారు.

రేషన్ బియ్యం పట్టివేత

జంగారెడ్డిగూడెం: అక్రమంగా దాచిన రేషన్ బియ్యాన్ని సివిల్ సప్లయిస్ డీటీ వైవీ లక్ష్మీకుమారి గురువారం పట్టుకున్నారు. మండలంలోని మైసన్నగూడెం గ్రామానికి చెందిన కనిగొళ్ల సుబ్రహ్మణ్యం ఇంటి వద్ద రేషన్ బియ్యం నిల్వ ఉంచినట్లు వచ్చిన సమాచారం మేరకు దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో 550 కేజీల బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.



శింగవరం వద్ద రేషన్ బియ్యాన్ని సీజ్ చేసిన విజిలెన్స్ సిబ్బంది

హెల్మెట్‌ధారణపై ఎస్పీ కౌన్సెలింగ్

పాలకోడేరు: హెల్మెట్‌ధారణ ఆవశ్యకతపై ఎస్పీ రవి ప్రకాష్ యువతకు కౌన్సెలింగ్ ఇచ్చారు. గురువారం విస్సాకోడేరులో నిర్వహించిన ప్రత్యేక డ్రైవ్‌లో పాల్గొని హెల్మెట్లు ధరించని యువకులకు వాటి వల్ల ప్రమాదాల నుంచి ఎలా రక్షణ పొందవచ్చో అవగాహన కల్పించారు. హెల్మెట్ లేకుండా వాహనాలు నడపడం వల్ల జరిగే ప్రమాదాలపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై నాళం శ్రీనివాసరావు, సిబ్బంది ఉన్నారు.



అవగాహన కల్పిస్తున్న జిల్లా ఎస్పీ యు రవి ప్రకాష్

కళ్లలో కారం కొట్టి చోరీ

ఏలూరు టౌన్: ఏలూరు జాతీయ రహదారి కలపర్రులో స్నేహితుడి పెళ్ళిరోజు వేడుకలకు వెళ్ళి వస్తుండగా అర్ధరాత్రి ఏలూరు మినీబైపాస్‌లో ఒక యువకుడు, యువతిపై ఇద్దరు అగంతకులు దాడి చేశారు. కళ్ళలో కారం కొట్టి బంగారు వస్తువులు, సెల్‌ఫోన్లు లాక్కుపోయారు. దీనిపై ఏలూరు త్రీటౌన్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. త్రీటౌన్ సీఐ కోమాకుల శివాజీ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసుల వివరాల ప్రకారం.. ఏలూరు నగరంలో ఒక సెల్‌ఫోన్ షాపులో పనిచేస్తోన్న యువకుడి పెళ్ళిరోజు కావటంతో ఏలూరు జాతీయ రహదారిపై కలపర్రు టోల్‌ప్లాజా వద్ద ఉన్న దాబా హోటల్‌లో ఈనెల 15న రాత్రి వేడుకలు చేసుకున్నారు. అదే షాపులో పనిచేస్తోన్న మరో యువకుడు, మాదేపల్లి గ్రామానికి చెందిన ఒక యువతి పార్టీకి హాజరయ్యారు. ఇద్దరూ బైక్‌పై వట్లూరు మినీబైపాస్ రోడ్డులో వస్తుండగా హేలాపురి నగర్ వద్ద ఇద్దరు అగంతకులు వారిని అడ్డగించి, కళ్ళలో కారం కొట్టారు. బెదిరించి యువతి మెడలోని బంగారు చైను, యువకుడి బ్రాస్‌లెట్, సెల్‌ఫోన్లు లాక్కుని ఉడాయించారు.

యువకుడికి తీవ్ర గాయాలు



తీవ్ర గాయాలతో పడి ఉన్న యువకుడు

ఏలూరు టౌన్: ఏలూరు జన్మభూమి పార్కు రోడ్డులో ఒక యువకుడు తీవ్ర గాయాలతో రోడ్డుపై ఉండడంతో స్థానికులు గుర్తించి అతడ్ని ఏలూరు జీజీహెచ్‌లో చేర్చారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ఏలూరు కలెక్టరేట్‌కు వెళ్ళే ప్రధాన రహదారిలో జన్మభూమి పార్కు సమీపంలో ఒక యువకుడు తీవ్ర గాయాలతో రోడ్డుపై అపస్మారకస్థితిలో ఉన్నాడు. ముఖమంతా రక్తంతో, తీవ్ర గాయాలతో ఉన్న యువకుడిని గుర్తించిన స్థానికులు 108 అంబులెన్స్‌లో ఆసుపత్రికి తరలించారు. అతనిని ఏలూరు వన్‌టౌన్ పడమరవీధికి చెందిన వీరంకి కృష్ణ పవన్ శశాంక్‌గా గుర్తించారు. కుటుంబ సభ్యులు మెరుగైన వైద్య చికిత్స కోసం ప్రైవేటు హాస్పిటల్‌కు తరలించారు. సమాచారం అందుకున్న ఏలూరు త్రీటౌన్ పోలీసులు బాధితుడ్ని పరిశీలించారు. ప్రమాదవశాత్తు బైక్ నుంచి రోడ్డుపై పడి గాయపడ్డాడా? లేక ఎవరైనా కొట్టి రోడ్డుపై పడేశారా .. అనే కోణంలో ఏలూరు త్రీటౌన్ పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. యువకుడి ఆరోగ్యస్థితి విషమంగా ఉన్నట్లు చెబుతున్నారు.

క్లుప్తంగా

కబడ్డీ రాష్ట్ర స్థాయి పోటీలకు దండగర్ర విద్యార్థి ఎంపిక



రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థి వెంకటేష్ ను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

తాడేపల్లిగూడెం రూరల్: రాష్ట్ర స్థాయిలో జరగనున్న కబడ్డీ పోటీలకు మండలంలోని దండగర్ర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన ఊబా వెంకటేష్ ఎంపికైనట్లు స్కూల్ ప్రధానోపాధ్యాయులు సీహెచ్.చంద్రశేఖర్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థి వెంకటేష్‌ను హెచ్ఎం చంద్రశేఖర్, వ్యాయామోపాధ్యాయుడు బడుగు చంద్రశేఖర్, ఉపాధ్యాయ సిబ్బంది అభినందించారు.

రైతులు మద్దతు ధర పొందాలి



మారంపల్లి గ్రామంలో ధాన్యం విక్రయించిన రశీదును అందజేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: రైతులు తమ ధాన్యాన్ని రైతు భరోసా కేంద్రంలో విక్రయించి మద్దతు ధర పొందాలని మండల వ్యవసాయాధికారి ఆర్ఎస్.ప్రసాద్ అన్నారు. గురువారం మండలంలోని కృష్ణాయపాలెం, మారంపల్లి గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఏవో ప్రసాద్ మాట్లాడుతూ జీపీఎస్ అమర్చిన వాహనాల్లోనే ధాన్యం మిల్లులకు తరలించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ పెద వెంకట్రాజు, రైతులు ఆరుగొలను సత్యనారాయణ, కృష్ణంరాజు, లక్ష్మీపతి రాజు, సచివాలయ కార్యదర్శి అహ్మద్, సొసైటీ కార్యదర్శి సత్యనారాయణ, ఆర్బీకే ఇన్‌చార్జ్ జి.సతీష్ పాల్గొన్నారు.

నేడు మెగా మెడికల్ క్యాంపు

తాడేపల్లిగూడెం: జగనన్న ఆరోగ్యసురక్షలో భాగంగా శుక్రవారం పట్టణంలోని జిల్లాపరిషత్ హైస్కూల్‌లో నియోజకవర్గ స్థాయి మెగా మెడికల్ క్యాంపు ఏర్పాటుచేశారు. డిప్యూటీసీఎం, దేవదాయశాఖామంత్రి కొట్టు సత్యనారాయణ పర్యవేక్షణలో ఈ క్యాంపు నిర్వహించనున్నారు. ఉదయం తొమ్మిది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటలవరకు ఈ క్యాంపు నిర్వహించనున్నారు. శుక్రవారం పట్టణంలో నిర్వహించనున్న మెగామెడికల్ క్యాంపులో వివిధ కార్పొరేట్ ఆసుపత్రుల నుంచి 20 మంది ప్రత్యేక వైద్యులు రానున్నారు. క్యాంపునకు సంబంధించి ఏర్పాట్లను కమిషనర్ అనపర్తి శామ్యూల్ పర్యవేక్షించారు. వైఎస్సార్ సీపీ నాయకులు సురక్ష క్యాంపులో సేవలకు గాను సన్నద్ధమవుతున్నారు. క్యాంపును వినియోగించుకోవాలని నాయకులు విజ్ఞప్తి చేశారు.

మెట్ట ఉప్పరగూడెం ఉప సర్పంచ్‌గా అప్పారావు



మెట్ట ఉప్పరగూడెం గ్రామ ఉప సర్పంచ్ రుద్ర అప్పారావుకు ధ్రువీకరణ పత్రం అందజేస్తున్న దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: మండలంలోని మెట్ట ఉప్పరగూడెం గ్రామ ఉప సర్పంచ్‌గా రుద్ర అప్పారావు గురువారం బాధ్యతలు స్వీకరించారు. గతంలో చేసుకున్న ఒప్పందం మేరకు రెండో దఫా ఉప సర్పంచ్‌గా అప్పారావు ఎన్నికయ్యారు. పెంటపాడు ఈవోపీఆర్డీ ఎంవీవీ.సుబ్బలక్ష్మి ఎన్నికల అధికారిగా వ్యవహరించారు. ఈ సందర్భంగా ఆయనను ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్, గ్రామ నాయకులు అభినందించారు. పంచాయతీ కార్యదర్శి ఆర్‌వీ.బ్రహ్మం తదితరులు పాల్గొన్నారు.

సుపరిపాలన కోసం జగనన్నే మళ్లీ సీఎం కావాలి

తణుకు అర్బన్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలనే తలంపుతో ప్రకాశం జిల్లా నాగులుప్పలపాడు మండలం ఈదుమూడి గ్రామానికి చెందిన కావూరి జయకుమార్ నిర్వహిస్తున్న ప్రజాచైతన్య యాత్ర తణుకుకు చేరింది. గురువారం తణుకు వైఎస్సార్‌సీపీ కార్యాలయం వద్దకు వచ్చిన యాత్రలో భాగంగా జయకుమార్ మాట్లాడుతూ పేదల పెన్నిధిగా నిలిచిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మళ్లీ సీఎం కావాలనే ఉద్దేశ్యంతో ఈ ఏడాది సెప్టెంబరు 12 నుంచి 100 రోజుల యాత్రను ప్రారంభించానని తెలిపారు. ఇప్పటికి 63 రోజులు పూర్తికాగా డిశంబరు 21న జగనన్న జన్మదిన వేడుకలతో యాత్ర ముగుస్తుందని చెప్పారు.

ప్రభుత్వానికి, ప్రజలకు మధ్య వారధిగా మీడియా

తాడేపల్లిగూడెం (టీఓసీ): ప్రజల్లో అవగాహనను, చైతన్యాన్ని పెంచడం ద్వారా మీడియా సమాజానికి ఎంతో మేలు చేస్తుందని ఆర్డీవో కె.చెన్నయ్య అన్నారు. జాతీయ పత్రిక దినోత్సవం సందర్భంగా మండల పరిషత్ కార్యాలయం సమావేశ మందిరంలో గురువారం పట్టణ ప్రెస్ క్లబ్ (ఏపీయుడబ్ల్యూజే) ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు.

జగన్ మళ్లీ రావాలి.. ఆశీర్వదించండి

- తాడేపల్లిగూడెం, తణుకు డివిజన్లలో
- ఉత్సాహంగా 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, వైఎస్సార్ సీపీ నేతలు



అత్తిలి: కె సముద్రపుగట్టులో లబ్ధిదారులకు బ్రోచర్‌లు అందజేస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



తాడేపల్లిగూడెం అర్బన్: 27వ వార్డులో సంక్షేమ పథకాల బ్రోచర్లను ఆవిష్కరిస్తున్న దృశ్యం



తణుకు అర్బన్: 11వ వార్డులో ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో మహిళతో మాట్లాడుతున్న సునీల్‌కుమార్



తణుకు టౌన్: కొమరవరం గ్రామంలో సంక్షేమ పథకాలను బోర్డును ఆవిష్కరిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు, తదితరులు

అత్తిలి: ప్రజా సంక్షేమం కోసం ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి మళ్లీ అధికారంలోకి రావాలని, అందరూ ఆశీర్వదించాలని వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ అన్నారు. అత్తిలి మండలం కె సముద్రపుగట్టు గ్రామంలో గురువారం రాష్ట్రానికి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమం సర్పంచ్ బండి వెంకటలక్ష్మి అధ్యక్షతన జరిగింది. ముందుగా వైఎస్సార్‌సీపీ పతాకాన్ని మండల పార్టీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ ఎగురవేశారు. సచివాలయం వద్ద సంక్షేమ, అభివృద్ధి పథకాల వివరాలు తెలిపే విధంగా ఏర్పాటు చేసిన డిస్‌ప్లే బోర్డును ఆయన ఆవిష్కరించారు. ఈసందర్భంగా పైబోయిన మాట్లాడుతూ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పాలన భవిష్యత్‌లో కొనసాగాలంటే రానున్న ఎన్నికల్లో తిరిగి జగన్‌మోహన్‌రెడ్డిని సీఎం చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఎంపీపీ ముక్కా సూర్యనారాయణ మాట్లాడుతూ వలంటీర్లు, గృహసారథులు, సచివాలయ కన్వీనర్లు సమన్వయంతో పనిచేసి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో అత్తిలి ఏఎంసీ చైర్మన్ బుద్దరాతి భరణీ ప్రసాద్, సర్పంచ్‌బండి వెంకటలక్ష్మి, ఉపసర్పంచ్ యాళ్ల అనిత, ఎంపీటీసీ సభ్యుడు అద్దంకి శ్రీను, జెడ్పీ కోఆప్షన్ మెంబర్ మహ్మద్ అబీబుద్దీన్, జిల్లా ప్రచార కమిటీ అధ్యక్షుడు పెన్మెత్స రామరాజు, మండల పార్టీ నాయకులు రంభ సూరిబాబు, కోరుకొల్లు వెంకట్రావు, కంకటాల సతీష్, కముజు శ్రీను, వూడిమూడి ప్రసాద్, మద్దాల శ్రీనివాస్, బండి సత్యనారాయణ, తహసీల్దార్ ఏవీ రామాంజనేయులు, ఎంపీడీవో ఎండీ అమీలు జమా, ఎమ్మెల్వో వెలగల విజయభాస్కరరెడ్డి, సెక్రటరీ సుజాత పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు మద్దతు ఇవ్వండి

తాడేపల్లిగూడెం అర్బన్ : పట్టణంలోని స్థానిక 27వ వార్డులో ఆంధ్రప్రదేశ్‌కు జగన్ ఎందుకు కావాలి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా మళ్లీ అధికారం చేపట్టాలని ప్రజలందరూ ఆశీర్వదించాలని తెలిపారు. అనంతరం 'వై ఏపీ నీడ్స్ జగన్' బ్రోచర్లను ఆవిష్కరించారు. వైఎస్సార్ సీపీ నాయకులు గుండుబోగుల నాగు, కర్రి భాస్కరరావు, కొలుకులూరి ధర్మరాజు, 27వార్డు ఇన్‌చార్జ్ పచ్చిపాల శివశంకర్, మారిశెట్టి రమణ, తాడిపత్తి రజని, వలంటీర్లు, గృహసారథులు, సచివాలయం సిబ్బంది, మున్సిపల్ మేనేజర్ దివ్యకుమారి తదితరులు పాల్గొన్నారు.

జగనన్న సంక్షేమం చరిత్రాత్మకం

తణుకు అర్బన్: ఆంధ్రప్రదేశ్‌లో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సృష్టించిన సంక్షేమం చరిత్రాత్మకమని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు తనయుడు, యువనేత కారుమూరి సునీల్‌కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలంటే కార్యక్రమంలో భాగంగా గురువారం తణుకు మున్సిపాలిటీ పరిధిలోని 11, 12 వార్డుల్లో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ పట్టణ కన్వీనర్ యిండుగపల్లి బలరామకృష్ణ, ఏఎంసీ చైర్మన్ నత్తా కృష్ణవేణి, వైఎస్సార్‌సీపీ పట్టణ అధ్యక్షుడు మంగెన సూర్య, కర్రి కాశీరెడ్డి, పొట్ల సురేష్, నార్గన సత్యనారాయణ, రామకృష్ణ, అభిషేక్, నారాయణ అప్పారావు, సామంతుల అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ ప్రదాత జగన్

తణుకు టౌన్: గతంలో తెలుగుదేశం పాలన, నేటి జగనన్న సంక్షేమపాలనలో తేడాలను ప్రజలు గమనించాలని, సంక్షేమ ప్రదాత రాష్ట్రాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసిన ముఖ్యమంత్రి జగనన్నకు అండగా నిలవాలని తణుకు మండల వైఎస్సార్సీపీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు చెప్పారు. గురువారం సాయంత్రం తణుకు రూరల్ మండలం కొమరవరం గ్రామంలోని సచివాలయం వద్ద నిర్వహించిన ఆంధ్రప్రదేశ్‌కి జగనే ఎందుకు కావాలని అనే అంశంపై ఆయన అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. మండల రైతు విభాగం అధ్యక్షుడు దండు వెంకట కృష్ణంరాజు, ముళ్లపూడి బాబూరావు, సొసైటీ అధ్యక్షుడు నిమ్మకాయల సురేష్‌బాబు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం ఆనందకుమార్, ఎంపీడీవో కే కిరణ్‌కుమార్, ఈవోపీఆర్డీఏఎస్ఆర్ కోటేశ్వరరావు, మహాలక్ష్మీ చెరువు గ్రామ సర్పంచ్ పాలా శ్రీను, యర్రాయి చెరువు గ్రామ సర్పంచ్ కేతా వెంకటలక్ష్మీ, సచివాలయ కన్వీనర్లు సీహెచ్ నాగరాజు, రెల్లు సుబ్బారావు, బావన దొరబాబు, వలంటీర్లు, గృహ సారథులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

విద్యాదీవెనతో పేదలకు ఉన్నత విద్య

తాడేపల్లిగూడెం రూరల్: రాష్ట్రంలో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న విద్యాదీవెన, అమ్మ ఒడి వంటి పథకాలతో పేదలకు ఉన్నత విద్య అందుతుందని ఏఎంసీ చైర్మన్ ముప్పిడి సంపత్‌కుమార్ అన్నారు. గురువారం మండలంలోని వెంకట్రామన్నగూడెం గ్రామంలో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సచివాలయం వద్ద వివిధ సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ రాపోలు కొండలరావు, కొమ్ముగూడెం సొసైటీ చైర్మన్ వెలిశెట్టి నరేంద్రకుమార్, పెదతాడేపల్లి సొసైటీ చైర్మన్ పరిమి తులసీదాస్, విద్యా కమిటీ చైర్మన్ ఎరుకల కొండలరావు, ఈవోపీఆర్డీ ఎం.వెంకటేష్, పంచాయతీ కార్యదర్శి వాణి, నాయకులు పోలిమెాను శ్రీనివాస్, నీలపాల నరేష్, బొట్టా నాగరాజు, ములకాల చినశ్రీను, బుంగా నాగేశ్వరరావు, సిర్రా వెంకటేశ్వరరావు, రాపాక వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

జగనన్నను ప్రతి ఒక్కరూ ఆదరించాలి

పెంటపాడు: ఆకుతీగపాడు గ్రామంలో శుక్రవారం ఏపీకి జగనన్నే ఎందుకు కావాలి కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ దాసరి హైమావతి, పార్టీ అధ్యక్షుడు కైగాల శ్రీనివాస్‌లు మాట్లాడుతూ పలు అభివృద్ధి సంక్షేమ పథకాలు ప్రజలకు అందించిన జగనన్నను ప్రతి ఒక్కరూ ఆదరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దాసం వెంకటేశ్వర్లు, బోడపాడు సర్పంచ్ గేదెల శివకుమార్ పాల్గొన్నారు.

పెంటపాడులో :

పెంటపాడు 7 వార్డులో 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమంలో భాగంగా ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ పథకాలను నాయకులు ప్రచారం చేశారు. ఈ సందర్భంగా భారీ సంఖ్యలో మహిళలు తమకు ఈ ప్రభుత్వంలో ఎంతో మేలు జరిగిందని, మళ్లీ ముఖ్యమంత్రిగా జగనన్నే కావాలని ఆకాంక్షించారు. గ్రామ ఉపసర్పంచ్ కొవ్వూరి ప్రసాద్‌రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు రెడ్డి సూరిబాబు, వార్డు సభ్యులు బర్ల జయరాంబాబు, బందారు రాంబాబు, గృహసారథులు పాల్గొన్నారు.



తాడేపల్లిగూడెం రూరల్: వెంకట్రామన్నగూడెంలో సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న దృశ్యం



పెంటపాడు: సచివాలయం వద్ద సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరిస్తున్న వైఎస్సార్ సీపీ నాయకులు



పెంటపాడు: ఆకుతీగపాడులో ప్రచారం చేస్తున్న గ్రామ ఉపసర్పంచ్ కొవ్వూరి ప్రసాద్‌రెడ్డి, తదితరులు

పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం



తాడేపల్లిగూడెం (టీఓసీ): క్విజ్ తదితర పోటీల్లో పాల్గొన్న వివిధ పాఠశాలల విద్యార్థులు



అత్తిలి: శాఖా గ్రంథాలయంలో చిత్రలేఖన పోటీలలో పాల్గొన్న విద్యార్థులు

తాడేపల్లిగూడెం (టీఓసీ): పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం సంపాదించవచ్చునని పలువురు వక్తలు పేర్కొన్నారు. 56వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా గురువారం శాఖా గ్రంథాలయంలో 6 నుంచి 10వ తరగతి విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించారు. వివిధ పుస్తకాలను ప్రదర్శించి, విద్యార్థులకు, చదవురులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి వి.శ్రీనివాసరావు, విశ్రాంత ఉద్యోగులు ఎల్.సాల్మన్‌రాజు, జి.బాపయ్యశర్మ, వి.రామాంజనేయులు, సి.వెంకటరత్నం, వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చిత్రలేఖన పోటీలు

అత్తిలి: జాతీయ గ్రంథాలయ వారోత్సవాలలో భాగంగా గురువారం అత్తిలి శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు అమర్ ఆర్ట్స్ అకాడమి ఆధ్వర్యంలో చిత్రలేఖన పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో జెడ్పీ బాలికల ఉన్నత పాఠశాల ఉపాధ్యాయినిలు వై ఉమాతేజస్వి, అస్మత్‌తుసీషాబేగం, గంధం శేషవేంద్రరావు, హెచ్‌వీఆర్ కిశోర్‌బాబు, గ్రంథాలయాధికారి డి కృష్ణారావు, మహాలక్ష్మి, పావని, శ్రీదేవి పాల్గొన్నారు. ఆరవల్లి గ్రంథాలయ వారోత్సవాలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు దొమ్మేటి నాగ శ్రీనివాస్, గ్రంథాలయాధికారి ఎస్ శ్రీనివాసరెడ్డి పాల్గొన్నారు.

మహనీయులకు నివాళ్లు

తణుకు టౌన్: గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా తణుకులోని పురుషుల జిల్లా శాఖా గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ ఉద్యమం కోసం కృషి చేసిన మహనీయులకు నివాళులర్పించారు. ఈ సందర్భంగా సాహిత్యం సామాజిక ప్రయోజనం అనే అంశంపై కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి కె సుగుణకుమారి, ఆర్ పుద్వినారాయణ, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు. వేల్పూరు గ్రంథాలయంలో గురువారం గ్రంథాలయ ఉద్యమం కోసం కృషి చేసిన మహనీయులకు నివాళులర్పించారు. రిటైర్డ్ ఏఈ కేఆర్ చక్రధరరావు, రిటైర్డ్ ఎంఈవో కోరా సత్యనారాయణ, పుట్టా సత్యనారాయణ, అన్నెం ధనరాజు, వసంతరావు, రామాంజనేయులు, గ్రంథాలయ అధికారి సాయిబాబా పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



జగన్నాథపురం గ్రామంలో ప్రగతిశీల భవన నిర్మాణకార్మిక సంఘ సమావేశం

తాడేపల్లిగూడెం రూరల్: బీవోసీ నిధులను బోర్డుకు జమ చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు మామిడి దానవరప్రసాద్ ప్రభుత్వాలను డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని జగన్నాథపురం గ్రామంలో ప్రగతిశీల భవన నిర్మాణ కార్మిక సంఘ సమావేశం టి.దుర్గారావు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దానవరప్రసాద్ మాట్లాడుతూ నిత్యావసర వస్తువుల ధరలు రోజు రోజుకు పెరుగుతుండటంతో కార్మికులకు చాలా ఇబ్బందికరమైన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ప్రభుత్వం ఇసుకను సరఫరా చేయాలని, బిల్డింగ్‌మెటీరియల్ ధరలు తగ్గించాలని, కార్మికులకు ఉపాధి కల్పించాలన్నారు. ఈ సమావేశంలో మంచాల సత్తిపండు, నీలం సత్తిబాబు, పి.నాగరాజు, కే.సత్య, ఎస్.కోటి, జి.రాజు, దువ్వ దానయ్య, సుబ్బారావు పాల్గొన్నారు.

సహకార సంఘాలు డిజిటల్ సేవలు అందించాలి



సహకార వారోత్సవాల్లో భాగంగా విద్యార్థులకు బహుమతులు అందజేస్తున్న దృశ్యం

తణుకు టౌన్: బ్యాంకింగ్ రంగంలో వచ్చిన సాంకేతిక పరిజ్ఞానాన్ని సహకార సంఘాల వినియోగించుకుని సభ్యులకు మెరుగైన సేవలు అందించాలని రాష్ట్ర సహకార యూనియన్ ప్రతినిధి, డిప్యూటీ రిజిస్ట్రార్ కె వెంకటేశ్వరరావు చెప్పారు. 70వ అఖిల భారత సహకార వారోత్సవాల్లో భాగంగా గురువారం తణుకు రూరల్ మండలం వేల్పూరు సొసైటీలో జరిగిన కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈసమావేశానికి సొసైటీ అధ్యక్షుడు పెనుమర్తి వెంకట్రామన్న అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సహకార డిప్యూటీ రిజిస్ట్రార్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సహకార వ్యవస్థలో డిజిటలైజేషన్ కోసం సాంకేతికతను వినియోగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ డివిజనల్ సహకార అధికారి పీ వెంకటేశ్వరరావు, సొసైటీ డైరెక్టర్లు జీ సత్యనారాయణ, డీఎస్‌వీ కనక మహాలక్ష్మి, కేవీ సుబ్రహ్మణ్యం, సొసైటీ సీఈవో జీ అజయ్ కృష్ణంరాజు పాల్గొన్నారు.

డోర్ డెలివరీ మాసోత్సవాలను విజయవంతం చేద్దాం



విజేతకు బహుమతి ప్రధానం చేస్తున్న డిపో మేనేజర్

తాడేపల్లిగూడెం (టీఓసీ): ఏపీఎస్ఆర్టీసీ డోర్ డెలివరీ మాసోత్సవాలను విజయవంతం చేద్దామని తాడేపల్లిగూడెం డిపో మేనేజర్ యేలూరి సత్యనారాయణ మూర్తి అన్నారు. పార్శిల్, కొరియర్ సర్వీస్‌ల్లో భాగంగా ఏర్పాటు చేసిన లక్కీ డిప్‌ను కార్గో కార్యాలయంలో గురువారం రాత్రి నిర్వహించారు. జీవీ నాగేశ్వరరావు, కేవీ సుబ్బరాజు, ఎ.రమేష్‌లను విజేతలుగా ప్రకటించి వారికి బహుమతులు అందజేశారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ సత్యనారాయణ మూర్తి మాట్లాడుతూ ఆర్టీసీ సేవలను ఉపయోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ ఎ.సుధారాణి, కార్గో డీఎంఈ మాధవరావులు పాల్గొన్నారు.

దళిత సేన ధర్నాను జయప్రదం చేయండి



ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించిన దృశ్యం

తాడేపల్లిగూడెం రూరల్: ఎస్సీ, ఎస్టీ, బీసీ, బడుగు, బలహీనవర్గాలు సాగు చేస్తున్న భూములకు పంచాయతీ తీర్మానం లేకుండా సాగు, ఇంటి స్థలాలుగా ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 20వ తేదీన ఏలూరు కలెక్టరేట్ వద్ద నిర్వహించనున్న ధర్నాను జయప్రదం చేయాలని దళిత సేన జిల్లా అధ్యక్షుడు చీలి మోహనరావు పిలుపునిచ్చారు. గురువారం మండలంలోని పెదతాడేపల్లి గ్రామంలో ధర్నా పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో దళిత సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకర్లమూడి వెంకట్రావు, మండల మహిళా అధ్యక్షురాలు దిర్శిపాముల పుష్ప, సలహాదారులు బాబూజీ, ప్రధాన కార్యదర్శి జంపెల్లి సుధాకర్, కార్యకర్తలు పాల్గొన్నారు.

సాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలి

తణుకు టౌన్: ఈనెల 18వ తేదీన తణుకులో రాష్ట్ర పౌర సరఫరాలు, వినియోగదారుల వ్యవహారాల శాఖా మంత్రి కారుమూరి వెంకట నాగేశ్వరరావు ఆధ్వర్యంలో నిర్వహించే సామాజిక సాధిసాధికార బస్సు యాత్రను విజయవంతం చేయాలని మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు బోడపాటి వీర్రాజు కోరారు. గురువారం ఆయన తణుకు రూరల్ మండలం తేతలి, దువ్వ, ముద్దాపురం, కోనాల గ్రామాల్లో పర్యటించి ఆయా గ్రామ నాయకులు, కార్యకర్తలను కలిశారు. ఈకార్యక్రమంలో ఎంపీపీ రుద్ర ధనరాజు, దువ్వ గ్రామ సర్పంచ్ అడ్డా బాబు, సొసైటీ అధ్యక్షుడు జేకే రాజు, మండల రైతు విభాగం అధ్యక్షుడు దండు వెంకట కృష్ణంరాజు, ముళ్లపూడి బాబూరావు, మండల సచివాలయాల కన్వీనర్ కరిబండి రాజేశ్, కోనాల సర్పంచ్ మల్లిపూడి చిన్నయ్య, ముద్దాపురం సర్పంచ్ మజ్జి పద్మ, మండల బీసీ సెల్ అధ్యక్షుడు కోటనాగేశ్వరరావు, ఎస్సీ సెల్ అధ్యక్షుడు జంగం ఆనందకుమార్, ఇతర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప పడిపూజ

తణుకు అర్బన్: తణుకు జాతీయ రహదారి సమీపంలో ఉన్న శ్రీశాస్త పంచాయతన అయ్యప్ప స్వామి దేవస్థానంలో బుధవారం రాత్రి గురుస్వామి చలపతి స్వామి, సత్యనారాయణ స్వామి ఆధ్వర్యంలో అయ్యప్పస్వామికి పడిపూజ నిర్వహించారు. ఉదయం నుంచి పంచామృతాలతో అభిషేకాలు, స్వామివారికి విశేష అలంకరణలు చేశారు. పట్టణానికి చెందిన కొమ్మోజు లింగమూర్తి, భారతి దంపతులు, అయ్యప్ప స్వాముల సహకారంతో పడిపూజ వైభవంగా జరిపారు. శివగణేష్‌స్వామి, ప్రకాష్, సాయిరాం, రామాంజనేయులు, చిన్నారావు, శ్రీనివాస్, నాగేశ్వరరావు భక్తులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాడేపల్లిగూడెం (టీఓసీ): పట్టణంలోని టూ టౌన్‌లోని సౌత్ సబ్ స్టేషన్ పరిధిలో ఈ నెల 17వ తేదీ శుక్రవారం కొబ్బరితోట 11కేవీ విద్యుత్ ఫీడర్‌కు మరమ్మతుల నిమిత్తం, విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్లు కొమ్మలను నరికేందుకుగాను విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు ఏపీఈపీడీసీఎల్ తాడేపల్లిగూడెం డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎస్.వెంకటేశ్వరరావు తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంట వరకు విద్యుత్ సరఫరా యాగర్లపల్లి నుంచి కన్యకపరమేశ్వరీ సత్రం వరకు, రామచంద్రరావుపేట, మహంకాళమ్మ గుడి రోడ్డు, కొబ్బరితోట తదితర ప్రాంతాల్లో నిలిపివేస్తున్నట్లు, విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

దివ్యాంగులను ఆదరించాలి

తాడేపల్లిగూడెం (టీఓసీ): దివ్యాంగులను ప్రతి ఒక్కరూ ఆదరించాలని రాష్ట్ర విద్య సమన్వయకర్త డా.రాధిక తెలిపారు. పట్టణంలోని దివ్యాంగుల భవిత శిక్షణ కేంద్రంను గురువారం జిల్లా సహిత విద్యా సమన్వయకర్త సుబ్రహ్మణ్యంలు, సహాయక సమన్వయ కర్త శ్రీనివాస్‌లు పరిశీలించారు. సమగ్ర శిక్ష ద్వారా దివ్యాంగుల పిల్లలకు అందుతున్న కార్యక్రమాలపై రికార్డ్స్‌ను పరిశీలించారు.